# FORM-G

## INVITATION FOR EXPRESSION OF INTEREST FOR M/S VANTAGE MACHINE TOOLS PRIVATE LIMITED OPERATING IN HEAVY MACHINE TOOLS BUSINESS AT D.NO 2-48, GOLLAPALLI, NUZVID MANDAL, ANDHRA PRADESH- 521111

**(Under Regulation 36A(1)of the Insolvency and Bankruptcy Board of India (Insolvency Resolution Process for Corporate Persons)Regulations, 2016)**

**RELEVANT PARTICULARS**

| | | |
|---|---|---|
| 1. | Name of the Corporate Debtor along with PAN / CIN / LLP No. | **M/s. Vantage Machine Tools Private Limited.**<br>**PAN: AAECV6909J**<br>**CIN No: U29246AP2013PTC090019** |
| 2. | Address of the registered office | D.NO.2-48, Gollapalli, Nuzvid Mandal, Andhra Pradesh- 521111 |
| 3. | URL of website | NA |
| 4. | Details of place where majority of fixed assets are located | D.NO.2-48, Gollapalli, Nuzvid Mandal, Andhra Pradesh- 521111 |
| 5. | Installed capacity of main products/ services | Not Available at the moment and any Interested PRA's can email us @ ip.vantage2022@gmail.com. |
| 6. | Quantity and value of main products/ services sold in last financial year | As per the AuditedFinancial Statements for the Financial Year 2017-18, the Turnover of the company is Rs.8,48,99,648/-. |
| 7. | Number of employees/workmen | Zero |
| 8. | Further details including last available financial statements (with schedules) of two years, lists of creditors, relevant dates for subsequent events of the process are available at: | The documents can be obtained by sending a request E-mail at **ip.vantage2022@gmail.com** |
| 9. | Eligibility for resolution applicants under section 25(2)(h) of the Code is available at: | The documents can be obtained by sending a request E-mail at **ip.vantage2022@gmail.com** |
| 10 | Last date for receipt of expression of interest | **12-02-2023** |
| 11. | Date of issue of provisional list of prospective resolution applicants | **22-02-2023** |
| 12 | Last date for submission of objections to provisional list | **27-02-2023** |
| 13 | Process email id to submit EoI | **ip.vantage2022@gmail.com** |

**Note :** For any information and clarification please mail to **ip.vantage 2022@gmail.com** or call to **9951789558 (CA Chaitanya Kiran) and 9949926945 (N Yogasai)**

**Sd/-**
**CA Dr. Immaneni Eswara Rao**
Resolution Professional
IBBI/IPA-001/IP-P01224/2018-19/11943
AFA Valid up to 01/11/2023
**Contact Number: 9951789558**
**Address for Communication:** # 40-26-22, Mohiddin Street, Chandramoulipuram, Opp Telephone Exchange, M G Road, Labbipet, Vijayawada, Andhra Pradesh-520010.

**Date : 28-01-2023**
**Place : Vijayawada**
**For M/s. Vantage Machine Tools Private Limited**

# ఫారం - జి

## మెసర్స్ వాంటేజ్ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు మండలం, ఆంధ్రప్రదేశ్-521111 వద్ద హెవీ మెషిన్ టూల్స్ వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థ గురించి ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము

(ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36A(1) క్రింద)

**సంబంధిత వివరములు**

| | | |
|---|---|---|
| 1. | PAN / CIN / LLP నెం.తో పాటు కార్పొరేట్ డెటార్ పేరు | **మెసర్స్ వాంటేజ్ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్**<br>**PAN: AAECV6909J**<br>**CIN No: U29246AP2013PTC090019** |
| 2. | రిజిష్టర్డు ఆఫీస్ అడ్రస్ | డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్-521111 IN |
| 3. | URL యొక్క వెబ్సైట్ | NA |
| 4. | స్థిరాస్థులలో ఎక్కువభాగం ఉన్న ప్రదేశం వివరములు | డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్-521111 IN |
| 5. | ఇనస్టాల్డ్ చేయబడిన ప్రధాన ఉత్పత్తుల సామర్థ్యం / సేవలు | ప్రస్తుతం అందుబాటులో లేదు మరియు ఆసక్తి ఉన్న PRAలు మాకు@ ip.vantage2022@gmail.com. కు మెయిల్ చేయవచ్చును |
| 6. | గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించబడిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం మరియు విలువ | 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్ ప్రకారం, కంపెనీ టర్నోవర్ రూ॥ 8,48,99,648/- |
| 7. | ఉద్యోగులు / కార్మికుల సంఖ్య | జీరో |
| 8. | గత రెండు సంవత్సరాలుగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో) సహామరిన్ని వివరాలు, క్రెడిటార్స్ జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్‌ల సంబంధిత తేదీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి | **ip.vantage2022@gmail.com** వద్ద అభ్యర్థనఇ-మెయిల్ పంపడం ద్వారా డాక్యుమెంట్స్ పొందవచ్చును. |
| 9. | కోడ్ యొక్క సెక్షన్ 25 (2) (h) క్రింద దరఖాస్తుదారుల తీర్మానం కొరకు అర్హత | **ip.vantage2022@gmail.com** వద్ద అభ్యర్థనఇ-మెయిల్ పంపడం ద్వారా డాక్యుమెంట్స్ పొందవచ్చును. |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు ఆఖరితేది. | **12-02-2023** |
| 11. | ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది. | **22-02-2023** |
| 12. | తాత్కాలిక జాబితాకు అభ్యంతరములు దాఖలు చేయుటకు ఆఖరి తేది. | **27-02-2023** |
| 13. | EoI సమర్పించుటకు ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి | **ip.vantage2022@gmail.com** |

**గమనిక :** ఏదైనా సమాచారం మరియు స్పష్టీకరణ కొరకు దయచేసి మెయిల్: **ip.vantage2022 @gmail. com** కు పంపించగలరు లేదా **9951789558 (CA చైతన్య కిరణ్)** మరియు **9949926945 (N యోగసాయి)** వారిని సంప్రదించగలరు.

సం/-
**CA డా॥ ఇమ్మానేని ఈశ్వరరావు**
**రిజల్యూషన్ ప్రొఫెషనల్,**
IBBI/IPA-001/IP-P01224/2018-19/11943
AFA చెల్లుబాటు - 01/11/2023 వరకు
**సంప్రదించవలసిన నెం. 9951789558**
**అడ్రసు :** 40-26-22, మొహిద్దిన్ స్ట్రీట్, చంద్రమౌళీపురం, టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఎదురుగా, ఎమ్ జి రోడ్, లబ్బీపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

**తేది. : 28-01-2023**
**ప్రదేశం : విజయవాడ**
**మెసర్స్ వాంటేజ్ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున**

I. ESWARA RAO ★ INSOLVENCY PROFESSIONAL ★
Regd.No: IBBI/IPA-001/ IP-P01224/ 2018-2019/ 11943

# 5 చదివినా పట్టభద్రులే..!

- నిరక్షరాస్యులూ ఆ జాబితాలోనే..
- మండలి పట్టభద్రుల ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు
- నారాయణ..వాలంటీర్ ఇవన్నీ విద్యార్హతలేనట
- నిరక్షరాస్యులు, 5, 9, 10వ తరగతి చదివిన వారూ పట్టభద్రులే!

**ఈనాడు, అమరావతి:** నారాయణ.. సాహిత్య.. శాంతి ఆశ్రమం.. ఎన్‌కే... నేతాజీ స్ట్రీట్.. ఎన్జీవోస్ కాలనీ.. నాట్ ఎడ్యుకేటెడ్... నాట్ స్టడీడ్.. నథింగ్.. రెల్లివీధి.. ఎస్ఎన్.. వాలంటీర్.. సెక్షన్ ఏ అండ్ బీ.. నాట్ యాక్యురేట్.. ఇవన్నీ ఏమిటని అనుకుంటున్నారా? శాసనమండలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని ఓటర్ల విద్యార్హతలు. ఈ కోర్సులు చదివినట్లు దరఖాస్తులో పేర్కొనటమే తరువాయి... వారందర్నీ ఎన్నికల సంఘం పట్టభద్రులుగా గుర్తించేసి ఓటు హక్కు కల్పించేసింది. రాష్ట్రంలో ఎన్నికల సంఘం పనితీరుకు ఈ ఓటర్ల జాబితానే పెద్ద ఉదాహరణ అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలి. వైకాపా అభ్యర్థులను గెలిపించి జగనన్న రుణం తీర్చుకోవాలి' అని మంత్రులు, వైకాపా ఎమ్మెల్యేలు వాలంటీర్లకు లక్ష్యాలు నిర్దేశించడంతో వారిలో కొంతమంది బోగస్, అనర్హులతో పెద్ద ఎత్తున దరఖాస్తులు చేయించారు. జాబితాలో బోగస్ ఓటర్లు ఉన్నారంటూ వివరాలతో ప్రతిపక్షాలు ఫిర్యాదు చేసినా వాటిని ఎన్నికల సంఘం సరిదిద్దలేదు. దీంతో తుది జాబితాలోనూ అనేక అవకతవకలు వెలుగు చూస్తున్నాయి. శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటరుగా చేరాలంటే డిగ్రీ విద్యార్హత ఉండాలి. కానీ నిరక్షరాస్యులు, 5, 7, 10, ఇంటర్ విద్యార్హతలున్నవారికీ ఓటు హక్కు కల్పించేశారు. కొందరైతే తమ విద్యార్హతలుగా వీధి పేర్లు, ఊరు పేర్లు, తాము చేస్తున్న వృత్తి సహా.. అర్థంపర్థం లేని పదాలను పేర్కొన్నారు.

### వార్డు సచివాలయ వాలంటీరు..

### ఇదీ ఓ విద్యార్హతే

- ★ మద్దిలపాలెం డీవీఎస్ కృష్ణా డిగ్రీ కళాశాలలోని 231వ నంబర్ పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే ఓటర్ల జాబితాలో ఆర్తిసింగ్ అనే పేరుంది. ఆమె విద్యార్హత 'నాట్ యాక్యురేట్'గా పేర్కొన్నారు.
- ★ చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల జాబితాలోని సీరియల్ నంబర్ 1,298లో లక్ష్మణ్ దమర్‌సింగ్ అనే పేరుంది. ఇతని విద్యార్హతను వాలంటీరుగా పేర్కొన్నారు.
- ★ నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 204వ నంబర్ పోలింగ్ కేంద్రం ఓటర్ల జాబితాలో సీరియల్ నంబర్ 674లో జెర్రిపోతుల వెంకట శివన్నారాయణ అనే పేరుంది. ఈయన విద్యార్హత 'లేట్' అని పేర్కొన్నారు.
- ★ మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం పరిధిలోని జాబితాలో శ్రీనివాసరావు మొకరా అనే పేరుంది. ఆయన విద్యార్హత 'నారాయణ' గా పేర్కొన్నారు.
- ★ జీవీఎంసీ ప్రైమరీ స్కూల్‌లోని 241వ నంబర్ పోలింగ్ కేంద్రం ఓటర్ల జాబితాలోని సీరియల్ నంబర్ 124లో సుమన్ చిర్ల అనే పేరుంది. విద్యార్హత 'ఎంఎం' అని ఉంది.
- ★ ఆనందపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని ఓటర్ల జాబితాలో సత్యవతి అరిగి అనే పేరుంది. ఈమె విద్యార్హత 'నాట్ అప్లికబుల్' అని పేర్కొన్నారు.

### వారు కూడా పట్టభద్రులేనట

- ★ ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని 204వ నంబర్ పోలింగ్ కేంద్రం ఓటర్ల జాబితాలోని సీరియల్ నంబర్ 149లో కంబాల శ్రీనివాసరావు, 219వ నంబర్ పోలింగ్ కేంద్రం పరిధిలో రంగోలి కల్యాణి, 247వ పోలింగ్ కేంద్రం పరిధిలోని కీర్తి అడ్డగరాళ్ల, 278వ నంబర్ పోలింగ్ కేంద్రం పరిధిలోని శివప్రసాద్ రజన్ తదితరుల విద్యార్హతలు 'అయిదో తరగతి' అని ఓటర్ల జాబితాలో ఉంది.
- ★ 228వ నంబర్ పోలింగ్ కేంద్రంలోని వీర వెంకట గంగాధర రవి, 201వ పోలింగ్ కేంద్రం పరిధిలోని చిత్రాడ మోహనరావు, 276వ పోలింగ్ కేంద్రంలోని అల్లాడ మురళీకృష్ణ, 289వ పోలింగ్ కేంద్రం పరిధిలోని అప్పలనాయుడు తదితరుల విద్యార్హతల కాలమ్‌లో 'నిరక్షరాస్యులు' అని ఉంది.
- ★ 5, 9, 10, ఐటీఐ, డిప్లమో వంటి కోర్సులు విద్యార్హతలుగా ఉన్న వందల మందిని పట్టభద్రుల ఓటర్ల జాబితాలో చేర్చేశారు.

### వాలంటీర్లే సూత్రధారులు....

ఓటర్ల నమోదు సహా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి పనులూ వాలంటీర్లకు అప్పగించొద్దంటూ ఎన్నికల సంఘం నాలుగైదు సార్లు ఆదేశాలిచ్చింది. కానీ అవి పక్కాగా అమలయ్యేలా చూడలేదు. దీంతో పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేచింది. పట్టభద్రుల ఓటు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలంటే దరఖాస్తుతో పాటు విద్యార్హతకు సంబంధించిన పట్టానూ సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. చాలా మంది డిగ్రీ పట్టాకు బదులుగా ఏదో ఒక పత్రాన్ని అప్‌లోడ్ చేసేశారు. వాటిపై క్షేత్రస్థాయిలో... పూర్తిగా విచారించకుండానే ఓటు హక్కు కల్పించటంతో అనర్హులకు జాబితాలో చోటు లభించింది. ఇవి కాకుండా ఒకే వ్యక్తి పేరు ఒకటి కంటే ఎక్కువ సార్లు జాబితాలో ఉంది. ఇవి కూడా నకిలీ ఓట్లే.

### ఒక్క విశాఖలోనే 5,141 బోగస్ ఓట్లు

విశాఖపట్నం జిల్లాలోనే 5,141 బోగస్ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ.అజశర్మ తెలిపారు. వీటిల్లో 4,069 మంది పేర్లు ఒకటి కంటే ఎక్కువ సార్లు ఉన్నాయని వివరించారు. నిరక్షరాస్యులు, 5, 7, 9వ తరగతి. ఐటీఐ, ఇంటర్మీడియట్ చదివిన వారికి కూడా ఓటు హక్కు కల్పించేశారని.. ఇలాంటివారిని 1752 మందిని గుర్తించామని చెప్పారు. వీటన్నింటిపై సమగ్రంగా విచారించాలని డిమాండు చేశారు.

## సమస్యలపై గళమెత్తిన స్వామీజీ మైకు లాక్కున్న ముఖ్యమంత్రి

### కర్ణాటక సీఎం బొమ్మై అనూహ్య చర్య

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే:** కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై తొలిసారి.. తీవ్ర అసహనానికి గురయ్యారు. సభలో మాట్లాడుతున్న ఓ స్వామీజీ చేతిలోని మైకును లాక్కున్నారు. బెంగళూరులో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన కొరత ఉందని.. నగరవాసులు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదంటూ కాగినెల మహాసంస్థానం కనకగురు పీఠాధిపతి ఈశ్వరానందపురి వ్యాఖ్యానించడంతో ఆయన ఇలా అసహనం చెందారు. మహదేవపురలో నిర్వహించిన బహిరంగ సభలో స్వామి మాట్లాడుతూ 'వర్షాలు కురిసిన సమయంలో ప్రజలు ఇబ్బంది పడ్డారు. అధికారులు ఏమాత్రం స్పందించలేదు. ముఖ్యమంత్రి కూడా గతంలో పలు హామీలు ఇచ్చారు' అంటూ ఈశ్వరానందపురి మాట్లాడుతుండగా వేదికపైనే ఉన్న బొమ్మై వేగంగా కదలి స్వామీజీ చేతిలోని మైకును లాక్కున్నారు. 'కేవలం హామీలు ఇచ్చి మర్చిపోయే ముఖ్యమంత్రిని కాదు నేను. సమస్యను పరిష్కరించేందుకు శ్రమిస్తా. నిధులు కేటాయించాం.. పనులు జరుగుతున్నాయి' అంటూ విమర్శలను తిప్పి కొట్టే ప్రయత్నం చేశారు. సీఎం మైకు లాక్కుంటున్న వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారింది. కర్ణాటకలో మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న వేళ ఈ ఘటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## తారకరత్నకు తీవ్ర గుండెపోటు

### బెంగళూరు ఆసుపత్రికి తరలింపు ● ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న బాలకృష్ణ



పాదయాత్రలో పాల్గొన్న తారకరత్న

**ఈనాడు డిజిటల్, చిత్తూరు:** 'యువగళం' పాదయాత్రలో తొలిరోజు పూజా కార్యక్రమాల్లో పాల్గొని పాదయాత్రకు సిద్ధమవుతున్న సమయంలో సినీ నటుడు నందమూరి తారకరత్నకు తీవ్ర గుండెపోటు వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రి ప్రత్యేక అంబులెన్స్‌లో బెంగళూరుకు తరలించారు.. తొలుత మధ్యాహ్నం మెరుగైన వైద్యం కోసం చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలంలోని పీఈఎస్ వైద్య కళాశాలకు తరలించారు. శుక్రవారం రాత్రి ఆయన భార్య అలేఖ్యారెడ్డి, కుమార్తెలు ఆసుపత్రికి వచ్చారు. బెంగళూరుకు తీసుకెళ్లాలని వైద్యులు నిర్ణయించారు. ఉదయం లక్ష్మీపురంలోని వరదరాజస్వామి ఆలయం వద్దకు తారకరత్న చేరుకున్నప్పటి నుంచి అభిమానులు చుట్టుముట్టి సెల్ఫీల కోసం పోటీపడ్డారు. దీనికితోడు ఎండ ప్రభావం కాస్త ఎక్కువగా ఉండటంతో స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. లక్ష్మీపురంలోని మసీదు వద్ద కూడా ఇబ్బంది పడటంతో వ్యక్తిగత భద్రతా సిబ్బంది పక్కకు తీసుకెళ్లారు. 15 నిమిషాల తర్వాత పాదయాత్రకు సిద్ధమవుతుండగా మధ్యాహ్నం 12 గంటలకు గుండెపోటు వచ్చింది. కింద పడుతుండగా తెదేపా కార్యకర్తలు పట్టుకున్నారు. వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయన్ని కుప్పంలోని కేసీ ఆసుపత్రికి తరలించి సీపీఆర్ చేయించారు. తర్వాత పీఈఎస్ వైద్య కళాశాలకు తీసుకెళ్లారు. విషయం తెలిసిన వెంటనే హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లారు. రాత్రి అక్కడే ఉన్నారు. తారకరత్న ఆరోగ్యంపై బాలకృష్ణకు తెదేపా అధినేత చంద్రబాబు ఫోన్ చేసి తెలుసుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కూడా పరిస్థితిని తెలుసుకున్నారు. బెంగళూరు హృదయాలయ వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స సాగుతోంది. పాదయాత్ర ముగిశాక రాత్రి 8.20 గంటలకు లోకేశ్ ఆసుపత్రి వద్దకెళ్లారు. పీఈఎస్ ఆసుపత్రి వైద్యులతో చర్చించాక బాలకృష్ణ విలేకరులతో మాట్లాడారు. తారకరత్నకు తీవ్ర గుండెపోటు వచ్చిందని, ఎడమ కవాటం 90 శాతం మూసుకుపోయిందని తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని అన్నారు. రక్తపోటు సాధారణంగా ఉందని తెలిపారు. ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు.



ఆసుపత్రిలో తారకరత్నను పరామర్శించి వస్తున్న లోకేశ్, బాలకృష్ణ


ఆంధ్రప్రదేశ్‌లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వలు ఉంచిన 14 మందిపై కేసులు నమోదు చేశారు. రూ.21.05 లక్షల విలువైన 170.64 టన్నుల ఎరువులు సీజ్ చేశారు. రూ.62.70 కోట్ల విలువైన 308.65 టన్నుల ఎరువులను డిటైన్ చేశారు.



**ఫారం - జి**

**మెసర్స్ వాంటేజ్ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు మండలం, ఆంధ్రప్రదేశ్-521111 వద్ద హెవీ మెషిన్ టూల్స్ వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థ గురించి ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానము**

(ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తుల కొరకు ఇన్సాల్వెన్సీ తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 36A(1) క్రింద)

| సంబంధిత వివరములు | | |
|---|---|---|
| 1. | PAN / CIN / LLP నెం.తో పాటు కార్పొరేట్ డెటార్ పేరు | మెసర్స్ వాంటేజ్ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ PAN: AAECV6909J CIN No: U29246AP2013PTC090019 |
| 2. | రిజిష్టర్డు ఆఫీస్ అడ్రస్ | డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్-521111 IN |
| 3. | URL యొక్క వెబ్‌సైట్ | NA |
| 4. | స్థిరాస్తులలో ఎక్కువభాగం ఉన్న ప్రదేశం వివరములు | డి.నెం.2-48, గొల్లపల్లి, నూజివీడు, కృష్ణా జిల్లా ఆంధ్రప్రదేశ్-521111 IN |
| 5. | ఇనస్టాల్డ్ చేయబడిన ప్రధాన ఉత్పత్తుల సామర్థ్యం / సేవలు | ప్రస్తుతం అందుబాటులో లేదు మరియు ఆసక్తి ఉన్న PRAలు మాకు@ ip.vantage2022@gmail.com. కు మెయిల్ చేయవచ్చును |
| 6. | గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించబడిన ప్రధాన ఉత్పత్తులు / సేవల పరిమాణం మరియు విలువ | 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్ ప్రకారం, కంపెనీ టర్నోవర్ రూ॥ 8,48,99,648/- |
| 7. | ఉద్యోగులు / కార్మికుల సంఖ్య | జీరో |
| 8. | గత రెండు సంవత్సరాలుగా అందుబాటులో ఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో) సహామరిన్ని వివరాలు, క్రెడిటార్స్ జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్‌ల సంబంధిత తేదీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి | ip.vantage2022@gmail.com వద్ద అభ్యర్థనఇ-మెయిల్ పంపడం ద్వారా డాక్యుమెంట్స్ పొందవచ్చును. |
| 9. | కోడ్ యొక్క సెక్షన్ 25 (2) (h) క్రింద దరఖాస్తుదారుల తీర్మానం కొరకు అర్హత | ip.vantage2022@gmail.com వద్ద అభ్యర్థనఇ-మెయిల్ పంపడం ద్వారా డాక్యుమెంట్స్ పొందవచ్చును. |
| 10. | ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణకు ఆఖరితేది. | 12-02-2023 |
| 11. | ఔత్సాహిక తీర్మాన దరఖాస్తుదారుల తాత్కాలిక జాబితా జారీ తేది. | 22-02-2023 |
| 12. | తాత్కాలిక జాబితాకు అభ్యంతరములు దాఖలు చేయుటకు ఆఖరి తేది. | 27-02-2023 |
| 13. | EoI సమర్పించుటకు ఇమెయిల్ ఐడిని ప్రాసెస్ చేయండి | ip.vantage2022@gmail.com |

**గమనిక :** ఏదైనా సమాచారం మరియు స్పష్టీకరణ కొరకు దయచేసి మెయిల్: ip.vantage2022@gmail.com కు పంపించగలరు లేదా 9951789558 (CA చైతన్య కిరణ్) మరియు 9949926945 (N యోగసాయి) వారిని సంప్రదించగలరు.

సం/-
CA డా॥ ఇమ్మానేని ఈశ్వరరావు
రిజల్యూషన్ ప్రొఫెషనల్,
IBBI/IPA-001/IP-P01224/2018-19/11943
AFA చెల్లుబాటు - 01/11/2023 వరకు
సంప్రదించవలసిన నెం. 9951789558
అడ్రసు : 40-26-22, మొహిద్దీన్ స్ట్రీట్, చంద్రమౌళీపురం, టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఎదురుగా, ఎమ్ జి రోడ్, లబ్బీపేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.
మెసర్స్ వాంటేజ్ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

తేది. : 28-01-2023
ప్రదేశం : విజయవాడ



**IBC, 2016 క్రింద అమ్మకపు ప్రకటన**

**మెస్సర్స్ సప్తరిషి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)**

లిక్విడేటర్స్ ఆఫీస్ : 7-1-285, ఫ్లాట్ నెం.103, శ్రీ సాయి స్వప్నసంపద అపార్ట్‌మెంట్స్, బాల్కంపేట, సంజీవ్‌రెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ-500038.

లిక్విడేటర్ చేత ఏర్పాటు చేసిన లిక్విడేషన్ ఎస్టేట్ యొక్క మెస్సర్స్ సప్తరిషి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో), CIN U55204TG2010PTC070754 కు సొంతమైన ఆస్తులు మరియు ఆస్తుల యొక్క అమ్మకం. ఈ-వేలంను "ఎక్కడ ఎలా వున్నది", "అక్కడ అలాగే" మరియు "ఏమి ఉన్నదో అదే" నిబంధన ప్రకారం నిర్వహించబడును. వివరములు ఈ దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

| ఆస్తి వివరము | అమ్మకం యొక్క పద్ధతి | తనిఖీ తేది | వేలం యొక్క తేదీ మరియు సమయం | రిజర్వ్‌ధర రూ.కోట్లలో | బయానా & డాక్యుమెంట్స్ సమర్పించుటకు ఆఖరు తేది |
|---|---|---|---|---|---|
| కంపెనీ మొత్తం (as going concern) ఆధారంగా | సంబంధం కలిగి వెళుతున్నట్లు | 11 ఫిబ్రవరి 2023కు ముందు | 15 ఫిబ్రవరి 2023కు సా॥ 3 గం॥ల నుండి సా॥ 4 గం॥లకు (5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) | రూ. 69 కోట్లు | రూ.6.9 కోట్లు 11 ఫిబ్రవరి 2023 |

1. సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ అనగా : https://bankauctions.in లేదా ఈమెయిల్ : shplip2022@gmail.com (process specific) నందు సాధారణ నిబంధనలు మరియు షరతుల వివరాలతో కూడిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ పత్రంలో లభ్యమయ్యే ఆస్తుల వివరాలు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్ ఫారంను చదువుకోగలరు.
2. లిక్విడేటర్‌కు ఎప్పుడైనా ఇ-వేలం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను అంగీకరించడానికి లేదా రద్దు చేయడానికి లేదా విస్తరించడానికి లేదా సమర్పించడానికి హక్కు ఉంది. ఎటువంటి కారణాలు చెప్పకుండా ఏ బిడ్డునైనా తిరస్కరించే హక్కు ఆయనకు ఉంది. లిక్విడేటర్‌కు ఎప్పుడైనా ఇ-వేలంను రద్దు చేయడానికి హక్కు కలదు.
3. ఈ-వేలం ప్లాట్‌ఫామ్: https://bankauctions.in. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్‌ను సమర్పించవలసినదిగా అభ్యర్థించడమైనది.

తేది : 28-01-2023
ప్రదేశం : హైదరాబాద్

మధుసూధన్‌రావు గోనుగుంట, లిక్విడేటర్, 8074633502 & 9177715558
IBBI Reg No.: IBBI/IPA-001/IP-P00181/2017-18/10360
AFA Valid till 09 th Oct 2023, shplip2022@gmail.com (Process Specific)


## 31న వాయుగుండంగా మారనున్న అల్పపీడనం

**ఈనాడు, విశాఖపట్నం:** ఆగ్నేయ బంగాళాఖాతం, దాన్ని ఆనుకొని ఉన్న హిందూ మహాసముద్రంలో అల్పపీడనం ఏర్పడింది. వచ్చే 48 గంటల్లో ఇది తీవ్ర అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ ఈ నెల 31వ తేదీ నాటికి వాయుగుండంగా మారనుంది. ఫిబ్రవరి ఒకటో తేదీ నాటికి శ్రీలంకకు సమీపంలో నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుంది. ఈ నెల 30 నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు పడే అవకాశం ఉంది. సగటు ఉష్ణోగ్రతలు కనిష్ఠంగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

## అరబిందో శరత్‌చంద్రారెడ్డికి మధ్యంతర బెయిల్

- నానమ్మ అంత్యక్రియల నేపథ్యంలో మంజూరు
- హైదరాబాద్ విడిచివెళ్లొద్దని కోర్టు ఆదేశం

**ఈనాడు, దిల్లీ:** దిల్లీ మద్యం కేసులో నిందితుడు అరబిందో డైరెక్టర్ పెనక శరత్‌చంద్రారెడ్డికి దిల్లీ రౌస్‌అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం ఆయన తిహాడ్ జైలులో ఉన్నారు. బెయిల్ మంజూరు కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై గత బుధవారం విచారణ ముగించిన ధర్మాసనం ఫిబ్రవరి 9న తీర్పును వెల్లడించనున్నట్లు తెలిపింది. అదే రోజు సాయంత్రం శరత్‌చంద్రారెడ్డి నానమ్మ మరణించారు. ఆమె అంత్యక్రియలు, కర్మకాండల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలంటూ శరత్‌చంద్రారెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రత్యేక న్యాయమూర్తి ఎం.కే.నాగ్‌పాల్ ఆ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టారు. ఆమె చివరి కోరిక మేరకు అంత్యక్రియలు, కర్మకాండల నిర్వహణకు రెండు వారాలు బెయిల్ మంజూరు చేయాలని శరత్‌చంద్రారెడ్డి తరఫు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. వాదనల అనంతరం ప్రత్యేక న్యాయమూర్తి శరత్‌చంద్రారెడ్డికి 14 రోజుల పాటు పలు షరతులతో మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. రూ.2 లక్షలు విలువైన వ్యక్తిగత పూచీకత్తును సమర్పించాలన్నారు. అంత్యక్రియలు, కర్మకాండల విషయంలో తప్పనిసరైతే మినహా శరత్‌చంద్రారెడ్డి హైదరాబాద్ దాటి వెళ్లవద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దేశం విడిచి వెళ్లరాదని ఉత్తర్వులో న్యాయమూర్తి పేర్కొన్నారు. తన మొబైల్‌ను ఆన్‌లో ఉంచడమే కాక పూర్తి సమయం లోకేషన్ ఆన్ చేసి ఉంచాలన్నారు. నానమ్మ అస్థికలను నిమజ్జనం చేసేందుకు హైదరాబాద్ విడిచి వెళ్లాల్సి వస్తే విచారణాధికారికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. "ఎటువంటి నేరకార్యక్రమాల్లో భాగస్వామికాకూడదు. ఫిబ్రవరి 10వతేదీ సాయంత్రం ఆరులోపు తిహాడ్ జైలు సూపరింటెండెంట్ ఎదుట లొంగిపోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ మధ్యంతర బెయిల్ పొడిగింపు కోరకూడదు" అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

## నేడు ఆర్‌ఎల్‌వీ ప్రయోగ పరీక్ష

**శ్రీహరికోట, న్యూస్‌టుడే:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) పునర్వినియోగ వాహకనౌక (ఆర్‌ఎల్‌వీ) మొదటి ల్యాండింగ్ ప్రయోగ పరీక్షను శనివారం నిర్వహించనున్నారు. చెక్కుచెదరకుండా భూమికి తిరిగి రప్పించడానికి, మళ్లీ వినియోగించుకోవడానికి వీలుగా ఈ ప్రయోగం చేయనున్నారు.








మేడసాని మోహన్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న జస్టిస్ ఎన్.వి.రమణ, చిత్రంలో రాధిక మంగిపూడి, రసమయి రాము, శ్రీలక్ష్మీప్రసాద్ కలపటపు, వంశీ రామరాజు, ఓలేటి పార్వతీశం

## అవధానం తెలుగు వారి సొత్తు

- పంచసహస్రావధాని మేడసాని మోహన్‌కు కనకాభిషేకం
- వంశీ సంస్థకు రూ.లక్ష విరాళం ప్రకటించిన జస్టిస్ ఎన్.వి.రమణ

**రవీంద్రభారతి, న్యూస్‌టుడే:** భాష పరిణామక్రమంలో ఎన్ని ప్రక్రియలు వచ్చినప్పటికీ అవధానం తెలుగు భాషకు ప్రత్యేకమని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. అవధాన ప్రక్రియ అసాధారణ మేధస్సు, వ్యాకరణంపై పట్టు, జ్ఞాపకశక్తి.. అన్నింటికీ మించి సమయస్ఫూర్తి మేళవింపుగా ఉంటుందన్నారు. శుక్రవారం రాత్రి రవీంద్రభారతిలో వంశీ ఇంటర్నేషనల్, శుభోదయం గ్రూప్ ఆధ్వర్యంలో పంచసహస్రావధాని డా.మేడసాని మోహన్‌కు కనకాభిషేకం చేశారు. సాహితీవేత్త డా.ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జస్టిస్ రమణ మాట్లాడుతూ.. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి, 15 ఏళ్ల వయసులోనే అవధానాలు ప్రారంభించి ప్రపంచ ఖ్యాతిని గడించిన మేడసాని మోహన్‌కు కనకాభిషేకం జరగడం తెలుగువారి అదృష్టమన్నారు. తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు ద్వారా కీర్తనలను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కంప్యూటింగ్ ఎంత కఠినమైందో.. అవధానం చేయడమూ అంతే కష్టమన్నారు. అవధానంలోని మాధుర్యాన్ని ప్రజలంతా ఆస్వాదించాలంటే అందుకు తగిన మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలల్లో ఆంగ్లం తప్పదని.. ఇంట్లో అయినా పిల్లలతో తెలుగులో మాట్లాడాలని తల్లిదండ్రులకు సూచించారు. వంశీ సంస్థ చేస్తున్న కృషికి తన వంతుగా రూ.లక్ష విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. వంశీ రామరాజు స్వాగతోపన్యాసం చేయగా రసమయి సంస్థల అధినేత డా.ఎం.కె.రాము అవధానం గురించి తెలియజేశారు. అనంతరం జరిగిన అవధానానికి డా.తిరుమల శ్రీనివాసాచార్యులు అధ్యక్షులుగా వ్యవహరించారు. డా.సుమతీనరేంద్ర, డా.ఓలేటి పార్వతీశం, డా.అక్కిరాజు సుందర రామకృష్ణ, టి.గౌరీశంకర్, ఫణీంద్ర, డా.కావూరి శ్రీనివాస్, చిక్కా రామదాసు, రాధిక మంగిపూడి పృచ్ఛకులుగా సంధించిన ప్రశ్నాస్త్రాలకు మేడసాని మోహన్ సమాధానాలు ఇచ్చారు.

## గ్రహం అనుగ్రహం

28-1-2023 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం; ఉత్తరాయణం;
శిశిర రుతువు; మాఘమాసం; శుక్లపక్షం
సప్తమి: మ.2.31 తదుపరి అష్టమి; అశ్విని: రా. 12.30 తదుపరి భరణి
వర్జ్యం: రా.8.31 నుంచి 10.07 వరకు; అమృత ఘడియలు: సా.5.14 నుంచి 6.49 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.38 నుంచి 8.07 వరకు
రాహుకాలం: ఉ. 9.00 నుంచి 10.30 వరకు
సూర్యోదయం: ఉ.6.38; సూర్యాస్తమయం: సా.5.49

## చలి పులి

| ప్రాంతం | కనిష్ఠ | గరిష్ఠ |
|---|---|---|
| విశాఖపట్నం | 15.0 | 32.5 |
| గుంటూరు | 15.2 | 30.2 |
| కడప | 16.0 | 32.0 |
| విజయనగరం | 17.0 | 30.0 |
| రాజమహేంద్రవరం | 17.0 | 36.5 |
| కర్నూలు | 17.5 | 33.0 |
| నరసాపురం | 18.0 | 33.8 |
| తిరుపతి | 18.6 | 30.8 |
| తాడేపల్లిగూడెం | 18.6 | 32.6 |
| విజయవాడ | 19.0 | 30.0 |
| శ్రీకాకుళం | 19.0 | 32.0 |
| అనంతపురం | 19.6 | 33.3 |
| నెల్లూరు | 21.6 | 31.6 |




# షేక్ మార్కెట్

(మొదటి పేజీ తరువాయి)

డాలర్‌తో పోలిస్తే రూపాయి 8 పైసలు పెరిగి 81.53 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 1.35 శాతం లాభపడి 88.65 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల ప్రభావం... నిన్న ప్రారంభమైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ రూ.20,000 కోట్ల మలి విడత పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పీఓ) పైనా పడింది. తొలిరోజు మదుపర్ల నుంచి పేలవ స్పందనే లభించింది. సెన్సెక్స్ ఉదయం 60,166.90 పాయింట్ల వద్ద బలహీనంగా ప్రారంభమైంది. మదుపర్ల అమ్మకాలు స్థిరంగా కొనసాగడంతో ఏ దశలోనూ కోలుకోలేకపోయిన సూచీ.. ఇంట్రాడేలో 58,974.70 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 874.16 పాయింట్ల నష్టంతో 59,330.90 వద్ద ముగిసింది. అక్టోబరు 21 తర్వాత సెన్సెక్స్‌కు ఇదే కనిష్ఠ స్థాయి. ఇక నిఫ్టీ కూడా 287.60 పాయింట్లు కుదేలై 17,604.35 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 17,493.55 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని నమోదుచేసింది.

### వీటికి లాభాలు...

రెండేళ్లలో తొలిసారిగా త్రైమాసిక లాభాన్ని నమోదుచేయడంతో టాటా మోటార్స్ షేరు దుమ్మురేపింది. ఇంట్రాడేలో 8.16% పరుగులు తీసిన షేరు రూ.453.20 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 6.34% లాభంతో రూ.445.55 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.8,819.46 కోట్లు పెరిగి రూ.1,47,981.46 కోట్లకు చేరింది. ఐటీసీ 1.77%, ఎం అండ్ ఎం 0.71%, సన్ ఫార్మా 0.35% లాభపడ్డాయి. ఎఫ్ఎమ్‌సీజీ, ఆరోగ్య సంరక్షణ, వాహన రాణించాయి. బీఎస్ఈలో 2783 షేర్లు నష్టాల్లో ముగియగా, 784 స్క్రిప్‌లు లాభపడ్డాయి. 91 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.


AP fiber Andhra Pradesh State Fiber Net Limited
Notice No. APSFL/HR/Recruitment/499/PA/2023/01 Dt: 28-01-2023
Online Applications are invited from suitable candidates for Chief Financial Officer (CFO)
For further details regarding job description and eligible criteria, please visit our website www.apsfl.in. Interested eligible candidates may send their profile/ updated CV to Email: recruitmentapsfl@gmail.com on or before 11-02-2023
Sd/- Managing Director
DIPR No: 1520PP/CL/Advt/1/1/2021-22



TELANGANA STATE TECHNOLOGY SERVICES LTD.
Tender call Notice for "Renewal of Annual Maintenance Support (AMC) for VMWare Software at Telangana State Data Center, ITE&C Department".
Time Schedule of various tender related events: Bid Calling Date: 28-01-2023; Due date and time for Pre Bid clarifications if any, by Email: 31-01-2023 @ 04.00 PM. Bid Closing Date/ Time: 09-02-2023, 03.00 PM; Bid Document Fee: Rs. 25,000/- in favour of the MD, TSTSL; Email Id's: mngdirector-tsts@telangana.gov.in, srinivasrao.t@gov.in, bvrao-tsts-ts@telangana.gov.in; Tender Reference No. TSTS/HWP1/ITE&C/SDC-AMC/2023.
For further details regarding detailed Tender Notification and specifications please visit http://www.tsts.telangana.gov.in/ www.tender.telangana.gov.in.
Sd/- Managing Director
T.S. Technology Services Ltd.
DIPR RO. No. 11863-PP/CL/ADVT/1/2022-23, Dt: 27-01-2023


## బండి సంజయ్ కుమారుడికి 41ఏ సీఆర్పీసీ నోటీసులు

దుండిగల్, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమారుడికి దుండిగల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వారం రోజుల క్రితమే ఈ నోటీసులు జారీ చేసినా పోలీసులు గోప్యంగా ఉంచారు. హైదరాబాద్‌లోని ఓ వర్సిటీలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న సంజయ్ కుమారుడు అసభ్య పదజాలంతో తోటి విద్యార్థిని దూషిస్తూ దాడికి పాల్పడిన వీడియో జనవరి 17న సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. దీనిపై వర్సిటీ స్టూడెంట్ ఎఫైర్స్ చీఫ్ కోఆర్డినేటర్ సుఖేష్ ఫిర్యాదు మేరకు అదే రోజు దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ క్రమంలో ఈ నెల 18న ఆయన పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కేసు వివరాలను సీఐ రమణారెడ్డిని అడిగి తెలుసుకున్న విషయం తెలిసిందే. కేసు విచారణ నిమిత్తం ఈ నెల 20న పోలీసుల ఎదుట హాజరవగా.. ఎప్పుడు పిలిచినా హాజరు కావాలని పేర్కొంటూ అతడికి 41ఏ సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేశారు.


తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
ఎ - III, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్, పిన్ కోడ్ – 500018, తెలంగాణ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
టెండరు నెం. 3/TSPCB/Computers/2015, తేది: 23-1-2023
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టిఎస్‌పిసిబి)కు డెస్క్‌టాప్ కంప్యూటర్లు (35 నెం.లు) మరియు ల్యాప్ టాప్‌ల (13 నెం.లు) సరఫరా, స్థాపన మరియు పనిచేయించుట కొరకు ఇ-టెండర్లు కోరబడుతున్నవి. టెండరు డాక్యుమెంట్లను https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. చివరి తేది: 7–2–2023 మ. 3.00 గం.లు.
తేది: 25–1–2023 సం/- మెంబర్ సెక్రెటరి
DIPR RO.No. 11850-PP/CL/ADVT/1/2022-23, తేది: 27-1-2023



తెలంగాణ ప్రభుత్వము
ప్రాంతీయ అధికారి కార్యాలయము, పంచాయతీ రాజ్, మహబూబ్‌నగర్
NIT No.TO/Tender/1058 to 1084/2022-23, టెండరు ప్రకటన తేది: 25.01.2023
పనుల సంఖ్య: 27. మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల మరియు నారాయణపేట జిల్లాలలో MRR 2022-23 & 2023-24, MRR, CRR 2018-19, MRR 2021-22, MOMB & మైనారిటీ వెల్ఫేర్ ఫండ్స్ (గ్రాంట్స్) క్రింద పనులకు పునఃపిలుపు. అంచనా వ్యయం: రూ.2904.17 లక్షలు. టెండర్ షెడ్యూళ్లను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ నుండి 28.01.2023 నుండి 04.02.2023 వరకు పొందవచ్చును. పాల్గొనుటకు ప్రతి టెండరు అప్‌లోడ్ తేదీ నుండి కనీసం 7 పని రోజులను కలిగి ఉంటుంది. ఇతర వివరాలను https://tenders.telangana.gov.in వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నుండి పొందవచ్చును. ఇమెయిల్ Id: se_pr_mbnr@yahoo.co.in తదుపరి వివరాలను సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయము/ ప్రాంతీయ కార్యాలయము, పీఆర్ సర్కిల్, మహబూబ్‌నగర్ నుండి పొందవచ్చును.
సం/- ప్రాంతీయ అధికారి, పీఆర్, మహబూబ్‌నగర్
DIPR RO.No. 3306-DP/CL/ADVT/1/2022-23, తేది: 27.01.2023



తెలంగాణ ప్రభుత్వము
కమిషనర్ కార్యాలయము, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్.
NIT No. EE/01/Tender Notice/2023, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు తేది: 17.01.2023 (1వ పిలుపు)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా 857.50 లక్షల మొత్తంతో ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, హన్మకొండ, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, నల్గొండ, నిజామాబాద్, జనగాం, ఖమ్మం మరియు సూర్యాపేట జిల్లాలలో 36 దేవస్థానాల అభివృద్ధి కొరకు టెండర్లు కోరబడుచున్నవి. మరింత సమాచారం కొరకు https://tender.telangana.gov.in దర్శించండి. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 28.01.2023. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది (దాఖలు): 11.02.2023.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాద్.
DIPR RO.No.3302-DP/CL/ADVT/1/2022-23, తేది: 27.01.2023



తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ
మాసాబ్ ట్యాంక్– హైదరాబాద్
తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న, TTWR FAA - Sircilla, కళాశాలలో పార్ట్‌టైమ్ గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి UG స్థాయిలో ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్ సబ్జెక్టులలో బోధించడానికి అర్హత మరియు అనుభవమున్న ఫ్యాకల్టీ నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి సంబంధిత సబ్జెక్టులో PG లేదా (04) సంవత్సరాల ఆనర్స్ కోర్సు సర్టిఫికెట్ కలిగి తప్పనిసరిగా కనీసం (02) సంవత్సరాల బోధనా అనుభవం కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు అప్లై చేసుకొనవచ్చు. అనుభవం మరియు గురుకులం నిబంధనల ఆధారంగా జీతం చెల్లించబడుతుంది. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాను acad.ttwrdc@gmail.com అనే మెయిల్‌కి పంపవచ్చు. దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేది: 04.02.2023.
Sd/- Secretary, TTWREIS
DIPR RO. No. 11846-PP/CL/ADVT/1/2022-23, Dt: 27-01-2023



దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్, మహబూబ్‌నగర్
టెండరు ప్రకటన
టెండరు ప్రకటన నెం. 2/2022–23, మహబూబ్‌నగర్, ఆపరేషన్ సర్కిల్‌లో వివిధ ఒ అండ్ ఎం, ఎం అండ్ పి మరియు టిఅర్ఇ మెటీరియల్స్ సరఫరా, వివిధ ఎలక్ట్రికల్ మరియు సివిల్ పనులను నిర్వహించుటకు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి ఓపెన్ టెండరు ద్వారా సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. పూర్తి సమాచారాన్ని వెబ్‌సైట్: www.tssouthernpower.com నుండి పొందవచ్చును. సర్కిల్ కార్యాలయం: ఫ్యాక్స్ నెం. 08542-272714 మరియు ఫోన్ నెం. 9440768928. గమనిక: ఓపెన్ టెండరు పనుల కొరకు సర్కిల్ కార్యాలయం, మహబూబ్‌నగర్ నుండి షెడ్యూళ్లను కొనుగోలు చేయవలెను.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్, మహబూబ్‌నగర్
DIPR RO.No. 11835-PP/CL/ADVT/1/2022-23, తేది: 27-1-2023



నిజామాబాద్ నగర పాలక సంస్థ
టెండరు ప్రకటన నెం. ఎంఇ/ఎన్ఎంసి/27/2022-23, తేది: 24-1-2023
జనరల్ ఫండ్, 14వ ఎఫ్‌సి, 15వ ఎఫ్‌సి మరియు పట్టణ ప్రగతి ఫండ్ క్రింద ఎన్ఎంసి మరియు ఎన్‌యుడిఎల్‌లో 30 నెం.ల పనులు అనగా రూ. 2 కోట్లతో ప్రస్తుత 20 ఎంఎల్‌డి డబ్ల్యూటిపి ఫిల్టర్ బెడ్‌ను పూర్వస్థితిలో పెట్టుట, రూ.50 లక్షలతో శ్మశాన వాటిక అభివృద్ధి, రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధిపరమైన మరియు నిర్వహణ పనులు. బిడ్ ప్రారంభ తేది: 27–1–2023, బిడ్స్ దాఖలుకు చివరి తేది: 4–2–2023 మరియు 13–2–2023 సా.5.00 గం.లు. తదుపరి వివరాల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ అనగా http://tender.telangana.gov.in ను చూడండి మరియు 9705710924పై సంప్రదించండి.
కమిషనర్, ఎన్ఎంసి
DIPR RO.No. 11870-PP/CL/ADVT/1/2022-23, తేది: 27–1–2023



నిజాంపేట నగర పాలక సంస్థ కార్యాలయము, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
Lr. No.E1/126/2022-23, కొటేషన్ ప్రకటన తేది: 25.01.2023
నిజాంపేట నగర పాలక సంస్థ కొరకు దిగువ ఐటంల సరఫరా మరియు బట్వాడా వంటి పనులలో అనుభవం గల ఏజెన్సీల నుండి నిజాంపేట నగర పాలక సంస్థ కొటేషన్లు కోరుతోంది. ఆవశ్యక స్పెసిఫికేషన్లు: క్ర.సం.: వివరాలు: పరిమాణం: 1) రాడ్లతో MS ఫ్రేమ్‌తో సపోర్ట్ చేయబడే ACP క్లాడింగ్ 25mm పై వర్టింగ్ షేప్స్‌తో CNC లో SS 304 గ్రేడ్ లెటర్ కట్ నేమ్ బోర్డు సరఫరా, బట్వాడా మరియు స్థాపనతో సహా అన్ని పన్నులు, ఫిక్సర్లు వగైరా పూర్తిగా (జాబ్ వర్క్) -1. 2) చ.అడుగులకు రేట్‌లో ఇవ్వబడిన, లేబర్ చార్జీలు వగైరాలతో సహా, ఆవశ్యక పెయింటింగ్ మెటీరియల్స్ ఉపయోగించి తగిన సంబంధిత థీమ్‌తో గోడలపై ఆర్ట్‌తో ఆర్టిస్టిక్ పెయింటింగ్ పూర్తిగా-1. 3) కి.గ్రా.కు రేట్‌లో ఇవ్వబడిన, మెటీరియల్స్ వ్యయం మరియు కన్వేయన్స్ మరియు లేబర్ చార్జీ వగైరాలతో సహా, mm లో కాస్ట్ ఐరన్ బర్నింగ్ పైర్స్ (2100x900x900) సరఫరా, బట్వాడా మరియు అమర్చుట పూర్తిగా -1. 4) కి.గ్రా.కు రేట్‌లో ఇవ్వబడిన మరియు మెటీరియల్స్ వ్యయంతో సహా, మైల్డ్ స్టీల్ మెటీరియల్ ఒక్కొక్క లాకర్ (18"x18"x18") సైజు గల యాష్ స్టోరేజీ లాకర్స్ సరఫరా మరియు బట్వాడా -1. 5) చ.మీ.కు రేట్‌లో ఇవ్వబడిన మరియు మెటీరియల్స్ వ్యయంతో సహా, గ్రీన్ షేడెడ్ నెట్ సరఫరా మరియు బట్వాడా -1. ఆసక్తి గల ఏజెన్సీలు ఐటంల జాబితాను ఈ కార్యాలయం నుండి పొందవలెను మరియు వాటిని సీల్డ్ కవర్‌లో వారి కొటేషన్లను 30.01.2023 మ.3.00 గం.లోగా దాఖలు చేయవలెను.
గమనిక: పై ప్రకటనకు సంబంధించి ఏవేని తదుపరి సందేహ నివృత్తికై నిజాంపేట నగర పాలక సంస్థ కార్యాలయమును సంప్రదించవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, నిజాంపేట నగర పాలక సంస్థ
DIPR RO. No.11847-PP/CL/ADVT/1/2022-23, తేది: 27.01.2023.


# రైతులు చట్టసభల్లోకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణభవన్‌లో ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్‌తో పాటు ఆయన భార్య హేమ గమాంగ్, కుమారుడు శిశిర్ గమాంగ్, నవనిర్మాణ్ కిసాన్ సంఘటన్ కన్వీనర్ అక్షయ్ కుమార్, ఆ రాష్ట్ర మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రైతు సంఘాల నేతలు తెలంగాణభవన్‌లో కేసీఆర్ సమక్షంలో శుక్రవారం భారాసలో చేరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "దేశంలో కోట్ల మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం తిరుగుతున్నారు. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తేవడానికి బలమైన రాజకీయ అంకితభావం ఉండాలి. అది భారాస వద్ద పుష్కలంగా ఉంది. తెలంగాణలో ఇప్పుడు వ్యవసాయం బాగుపడింది. రైతు ఆత్మహత్యలు లేవు. ఇక్కడ సాధ్యమైనప్పుడు ఒడిశాలో.. దేశంలో ఎందుకు కాదు? ఇది ధన్ కి బాత్ కాదు... మన్ కీ బాత్. దేశ భవిష్యత్తును మార్చేందుకు, దేశ ఆలోచన, భావజాలంలో మార్పు తీసుకురావాలనే ఒక బృహత్తర సంకల్పంతో భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. ఈ ప్రస్థానంలో, మహా యుద్ధంలో భాగస్వాములయ్యేందుకు ఒడిశా నుంచి వ్యయప్రయాసలకోర్చి వచ్చిన మీ అందరికీ స్వాగతం. ఒడిశా రాష్ట్ర రాజకీయాల్లో భీష్మాచార్యుడులాంటి గిరిధర్ గమాంగ్, ఇతర నేతలు భారాసలో చేరడంతో నాకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లయింది. మన కంటే ముందు, తర్వాత ఎన్నో దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందాయి. వీటిని బేరీజు వేసుకుంటే మన దేశ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.



భారాసలో చేరేందుకు వచ్చిన ఒడిశా నేతలకు నమస్కరిస్తున్న కేసీఆర్

### చిచ్చు పెడుతున్నారు.. విభజిస్తున్నారు

రాజకీయ కుట్రదారులు అధికారమే పరమావధిగా ఎన్నో నినాదాలిచ్చారు. ఎన్నో హామీలిచ్చారు. తర్వాత ఏం జరిగిందో తెలుసు. నేడు మన దేశం లక్ష్యాన్ని కోల్పోయింది. ఏం చేసైనా ఎన్నికల్లో గెలవాలనదే లక్ష్యమైంది. జాతి, మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. విభజిస్తున్నారు. ఇప్పుడు దేశంలో కేంద్ర ప్రభుత్వం లాభాలను ప్రైవేటుపరం చేస్తూ అంబానీ, అదానీ, టాటా, బిర్లా వంటి బడా కార్పొరేట్లకు దోచిపెడుతోంది. నష్టాలు వస్తే మాత్రం పేద ప్రజల నెత్తిన రుద్దుతోంది. గెలిచిన పార్టీలు ప్రజాసేవ లక్ష్యంగా పని చేయాలి ఆ దిశగా పాటుపడాలి. కానీ నేడు ఏం జరుగుతోంది? ఒడిశాలోని మహానదిలో మన అవసరాలకు మించి నీటి లభ్యత ఉంది. కానీ మనం 25-30 శాతం మాత్రమే వినియోగించుకుంటున్నాం. మహానదితో పాటు బ్రాహ్మణి, వైతరణి నదులు కూడా ప్రవహిస్తున్నాయి. కానీ తాగడానికి నీరు లేదు. కానీ ప్రసంగాలు మాత్రం ఘనం. మానవ హక్కులు భిక్షగా కాకుండా హక్కుగా సాధించాలి" అని కేసీఆర్ పేర్కొన్నారు. తమ ఒడిశాలో రూ.500 పింఛను మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో రూ.2000 ఇస్తున్నారనేది కూడా చెప్పాలని ఒడిశా నేత కోరగా.. ఆ విషయాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. భారాస అధికారంలోకి వస్తే రెండేళ్లలో దేశమంతటికీ 24 గంటల నాణ్యమైన విద్యుత్తు, వ్యవసాయానికి ఉచితంగా ఇస్తామన్నారు. రైతుబంధు, దళితబంధును అమలు చేస్తామని తెలిపారు. శుద్ధి చేసిన నీరును తెలంగాణ మాదిరే దేశవ్యాప్తంగా అందిస్తామని ప్రకటించారు. దేశంలోని 83 కోట్ల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిని సాధ్యమైనంత ఎక్కువగా సాగులోకి తెస్తామన్నారు.

> "మన వద్ద వనరులున్నా కూడా అమెరికా వద్ద చేతులు చాచడం ఎందుకు? భారత్‌లో అమెరికా, చైనా కంటే.. ప్రపంచంలోని మిగతా అన్ని దేశాల కంటే ఎక్కువ సంపద కేంద్రీకృతమై ఉంది. అభివృద్ధిలో ఆ దేశాలెక్కడ? మనమెక్కడ? మన యువత అమెరికా వెళ్లడానికి ఎందుకు ఉవ్విళ్లూరుతున్నారు? భారతీయులకు అమెరికాలో గ్రీన్‌కార్డు లభిస్తే.. అది గౌరవంగా భావించి, వారి తల్లిదండ్రులు ఇక్కడ బంధుమిత్రులతో దావత్‌లు ఎందుకు చేసుకుంటున్నారు?ఇది దేనికి సంకేతం? దీన్ని అర్థం చేసుకుంటే మనం ఎక్కడున్నామో తెలిసిపోతుంది?"
> - సీఎం కేసీఆర్

### ఒడిశా నేతలకు ఘన స్వాగతం

అంతకుముందు మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ నేతృత్వంలో ఒడిశా నుంచి రెండు బస్సుల్లో ముఖ్య నేతలు తరలివచ్చారు. ఇందులో కాంగ్రెస్, భాజాపా పార్టీల నుంచి భారాసలో చేరుతున్న వారితో పాటు రైతు సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, బార్ కౌన్సెల్ సభ్యులు, వేర్వేరు పార్టీల జిల్లా అధ్యక్షులు కూడా ఉన్నారు. వీరందరికీ భారాస నేతలు తెలంగాణ భవన్ వద్ద ఘనస్వాగతం పలికారు. ఏర్పాట్లను మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వేణుగోపాలచారి, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ అంజనేయగౌడ్, భారాస నాయకులు దాసోజు శ్రవణ్ తదితరులు పర్యవేక్షించారు. ఒడిశా నుంచి వచ్చిన నేతలు హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు పర్యాటక ప్రదేశాలను సందర్శించాలని సీఎం కోరడంతో.. అందుకు అనుగుణంగా భారాస నేతలు ఏర్పాట్లు చేశారు.

# దివికేగితివా.. అందాల ఓ చిలకా!

(మొదటి పేజీ తరువాయి)



తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో 200కిపైగా సినిమాల్లో నటించిన ఆమె అసలు పేరు జానాబాయి. జ్యోతిషుల సూచనతో తల్లిదండ్రులు జమునగా మార్చారు. 1936 ఆగస్టు 30న కర్ణాటకలోని హంపీలో నిప్పణి శ్రీనివాసరావు, కౌసల్యాదేవి దంపతులకు జన్మించారు జమున. పసుపు, పత్తి తదితర ఉత్పత్తుల ఎగుమతి వ్యాపారం చేస్తూ శ్రీనివాసరావు తన కుటుంబంతో గుంటూరు జిల్లా దుగ్గిరాల గ్రామంలో స్థిరపడ్డారు. అక్కడే జమున విద్యాభ్యాసం కొనసాగింది.



జమున కుమార్తె స్రవంతిని ఓదారుస్తున్న అల్లు అరవింద్. చిత్రంలో మురళీమోహన్ తదితరులు

### సావిత్రి స్ఫూర్తితో..

